రాగం :

తాళం :

రచన : డా॥ చిల్లర భవానీదేవి

సంగీతం :

గానం :

# 102. అందరి దైవం సాయి

ప॥ అందరి దైవం సాయి

ఆత్మ ప్రబోధం సాయి

సత్యతేజమే సాయి

సద్గురు యోగి సాయి ॥అందరి॥

చ॥1 కన్నుల దీపం సాయి

హృదయ ప్రదీప్తం సాయి

చీకటి బ్రతుకున ఆశలు నింపే

వెన్నెలకిరణం సాయి ॥అందరి॥

చ॥2 అణువు అణువున సాయి

విశ్వమంతటా సాయి

చిత్తభ్రాంతి విచ్ఛిన్నం చేసే

నిత్యానందం సాయి ॥అందరి॥